# శరభోపనిషత్తు

– బ్రహ్మశ్రీ మంగిపూడి వేంకట శాస్త్రి

**ఉపోద్ఘాతము :**

అథర్వవేదాంతర్గతమైనది ఈ శరభోపనిషద్. ఇది శైవ ఉపనిషద్. ఇందులో ౩౦ మంత్రములు శివతత్వజ్ఞానమును తెలియజేయునవి. తరువాత ౪ మంత్రాలు ఇది ఎవరికి ఉపదేశించవచ్చు ఎవరికి ఉపదేశించరాదు అనే విధినిషేధాలను తెలియజేస్తున్నవి. తరువాత ఫలశృతికలదు. ఇది పారాయణ చేయు పాఠకునియొక్క పంచమహాపాపాలు పంచఉపపాతకాలు కూడా పోయి మరణానంతరము శివసాయుజ్యమును పొందుతాడు అని ఇందులో ఉన్నది. అనంతరం యథాశక్తి అనువాదం.

ఒకానొక సందర్భములో పిప్పలాదమహర్షి కుమారుడైన పైప్పలాదుడు బ్రహ్మదేవుని ప్రత్యక్షము చేసుకున్నాడు. అప్పుడు బ్రహ్మనుగూర్చి ఈ విధంగా ప్రార్థించాడు. దేవా బ్రహ్మవిష్ణుమహేశ్వరులలో ఎక్కువగా ఎవరు ధ్యానింపతగినవారు. దయతో సత్యమైన విషయము నాకు తెలిపి నా యొక్క చింతను దూరము చేయవలసినది అని ప్రార్థించాడు. ఎవరికి పుణ్యబలం తీవ్రంగా ఉంటుందో అట్టివానికి మాత్రమే పరమేశ్వరుడు లభ్యమవుతున్నాడు. ఎవరి శరీరము నుండి నేను (బ్రహ్మ) విష్ణువు. ఇంద్రుడు మొదలగు దేవతలు జనించినప్పటికీ ఆయన స్వరూపమును పూర్ణముగా ఎరుగలేకపోవుచుంటిమో ఎవరి అనుగ్రహముతో సమస్తమైన వేదములు నాకు లభ్యము అయినవో విష్ణువుకు కూడా పూజ్యుడై ఉన్నాడో, అంత్యకాలంలో అన్నిలోకాలను ఉపసంహరించి తనలో లయం చేసుకొనుచున్నాడో అట్టి స్వామి 'శరభము' అనే ఘోరవేషమును ధరించి నృసింహస్వామిని కూడా జయించాడో అట్టి

శరభరూపుడైన మహేశ్వరుడే త్రిమూర్తులలోనూ శ్రేష్ఠుడు, మరియు పూజ్యుడు. ఏ శరభస్వామి బ్రహ్మనైన నా ఐదవముఖమును ఖండించాడో అట్టి స్వామికి నమస్కారం.

వీరభద్ర అవతారమును తీసుకుని దక్షయజ్ఞమును ధ్వంసముచేసినాడో అట్టిస్వామికి వందనము. మూడవకంటియందుగల ఒక చిన్ననిప్పురవ్వతో సమస్త బ్రహ్మాండములను భస్మము చేయగలడో అట్టి స్వామికి అంజలి ఘటిస్తున్నాను, ఏ పరమాత్మ లయించబడిన ఈ చరాచరజగత్తును మరలా ఉద్ధరిస్తున్నాడో నా చేత సృజింపచేయిచున్నాడో, అట్టి రుద్రునకు ప్రణామములు. పాలసముద్రమథన సమయంలో పుట్టిన విషమును స్వీకరించి నీలకంఠుడైనవాడు, మరియు యమునికి భయపడి తనను శరణువేడగా మార్కండేయుని రక్షించి చిరంజీవిని గావించిన ఆ రుద్రరూపుడైన శరభునికి నమస్కారములు, తనను ఆరాధించిన విష్ణువుకు సుదర్శనచక్రమును ప్రసాదించినవాడు. త్రిపురాసురులను క్షణకాలములో భస్మము చేసినవాడు, మన్మథుని చంపినవాడు, సూర్యుడు, చంద్రుడు, అగ్ని అనే ముగ్గురుదేవతలను కనులుగా ధరించినవాడు, మత్స్య, కూర్మ, వరాహ, నృసింహ, వామన, పరశురామ, రామ, బలరామ, కృష్ణ, కల్కి అనే దశావతారాలను ధరించిన విష్ణువుచేత కూడా సేవింపబడువాడు.

జీవులయొక్క, జన్మ, మృత్యు, ముసలితనము అనే బాధలను పోగొట్టువాడు, ఆధిభౌతిక, ఆధిదైవిక, ఆధ్యాత్మిక అనే తాపత్రయములను నివారించువాడైన ఆ రుద్రునకు నమస్కారములు. ఆయన యొక్క వాస్తవస్థితి ఎరిగినవానికి ఎట్టి భయములు ఉండవు. ఎందుకనగా ఆయన పరమాణువుకంటే కూడా తక్కువ అయినవాడు. దానికంటే తక్కువలేదు కనుక పరమాణువు అని అర్థం). అట్లే పెద్దవస్తువుకంటే కూడా పెద్ద అయినవాడు. (ఈ చరాచరజగత్తు అంతా నిండి ఉన్నాడు అని అర్థం) అన్నిటికీ సాక్షి అయినవాడు. ఎల్లప్పుడూ ఉండేవాడు. అంతులేని శక్తికలవాడు. అన్ని

నామరూపాలు ఆయనే అయినవాడు. అట్టి ఆ రుద్రదేవుని పాదపద్మాలను సర్వదా ధ్యానించుచుండిన యెడల ఓ పైప్పిలాద నీవు తరించశక్యముకాని ఈ ఘరసంసారమును సుఖంగా దాటగలవు. ఆ రుద్రదేవుని వ్యాసమహర్షి, వసిష్ఠమహర్షి, శ్రీశుకమహర్షి, సనకాదిమహాయోగులు ఎల్లప్పుడు స్తుతిస్తూ ఉంటారు. మోక్షమును ఇచ్చేవాడైన ఆ శరభస్వామిని శరణువేడు. ఎవరి మాయకు బద్ధులై దేవతలు సైతం మోహమును పొందుచున్నారో అట్టి మాయ స్వామి కటాక్షముచేత తొలగిపోవును, మేము సైతం స్వామియొక్క మాహాత్మ్యమును ఒకలేశమైనను వర్ణించుటకు తగినవారముకాము. అంతటి అఖండ మహిమగల శరభరూపుడైన ఆ రుద్రదేవున్ని సదా సేవించు. ఆయనను సేవించడంద్వారా సమస్తదేవతలను సేవించినట్టే అవుతుంది.

అదేవిధంగా ఈ పైప్పలాదమహాశాస్త్రమును ఎవరు అధ్యయనం చేస్తారో అట్టివారు జననమరణప్రవాహరూపమైన ఈ సంసారం నుండి విడవబడుతారు. సమస్తపాపములనుండి విముక్తుడు అవుతాడు. మన సంవాదరూపమైన ఈ పైప్పలాదశాస్త్రమును అధ్యయనం చేయువాడు మహాదేవునికి అత్యంత ఇష్టుడు అవుతాడు. శివసాయుజ్యమును పొందుతాడు. ఈ విధంగా సృష్టికర్తయగుబ్రహ్మ తనను ఆశ్రయించిన పైప్పలాదునికి శివతత్వజ్ఞానమును ఉపదేశించెను.

స్వస్తి

# శరభోపనిషత్

శ్లో. సర్వం సంత్యజ్య మునయో యద్భజంత్యాత్మరూపతః ।
తచ్ఛారభం త్రిపాద్బ్రహ్మ స్వమాత్రమవశిష్యతే ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వదేవాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ శరభోపనిషత్ ప్రారంభః**

అథ హైనం పైప్పలాదో బ్రహ్మాణమువాచ భో భగవన్
బ్రహ్మవిష్ణురుద్రాణాం మధ్యే కో వా అధికతరో ధ్యేయః
స్యాత్తత్త్వమేవ నో బ్రూహీతి । తస్మై స హోవాచ పితామహశ్చ
హే పైప్పలాద శృణు వాక్యమేతత్ । బహూని పుణ్యాని కృతాని యేన
తేనైవ లభ్యః పరమేశ్వరోఽసౌ । యస్యాంగజోఽహం హరిరింద్రముఖ్యా
మోహాన్న జానంతి సురేంద్రముఖ్యాః ॥ ॥ 1 ॥

ప్రభుం వరేణ్యం పితరం మహేశం యో బ్రహ్మాణం విదధాతి తస్మై ।
వేదాంశ్చ సర్వాన్ప్రహిణోతి చాగ్ర్యం తం వై ప్రభుం పితరం దేవతానా॥ ॥ 2 ॥

మమాపి విష్ణోర్జనకం దేవమీడ్యం యోఽన్తకాలే సర్వలోకాన్సంజహార ॥ ॥ 3 ॥

స ఏకః శ్రేష్ఠశ్చ సర్వశాస్తా స ఏవ వరిష్ఠశ్చ ।
యో ఘోరం వేషమాస్థాయ శరభాఖ్యం మహేశ్వరః ।
నృసింహం లోకహంతారం సంజఘాన మహాబలః ॥ ॥ 4 ॥

హరిం హరంతం పాదాభ్యామనుయాంతి సురేశ్వరాః ।
మావధీః పురుషం విష్ణుం విక్రమస్వ మహానసి ॥ ॥ 5 ॥

కృపయా భగవాన్విష్ణుం విదదార నఖైః ఖరైః ।
చర్మాంబరో మహావీరో వీరభద్రో బభూవ హ ॥ ॥ 6 ॥

స ఏకో రుద్రో ధ్యేయః సర్వేషాం సర్వసిద్ధయే ।
యో బ్రహ్మణః పంచవక్త్రహంతా తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ॥ 7 ॥

యో విస్ఫులింగేన లలాటజేన సర్వం జగద్భస్మసాత్సంకరోతి ।
పునశ్చ సృష్ట్వా పునరప్యరక్షదేవం స్వతంత్రం ప్రకటీకరోతి ।
తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ॥ 8 ॥

యో వామపాదేన జఘాన కాలం ఘోరం
పపేఽథో హాలహలం దహంతం ।
తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ॥ 9 ॥

యో వామపాదార్చితవిష్ణునేత్రస్తస్మై దదౌ చక్రమతీవ హృష్టః ।
తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ॥ 10 ॥

యో దక్షయజ్ఞే సురసంఘాన్విజిత్య
విష్ణుం బబంధోరగపాశేన వీరః ।
తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ॥ 11 ॥

యో లీలయైవ త్రిపురం దదాహ విష్ణుం కవిం సోమసూర్యాగ్నినేత్రః ।
సర్వే దేవాః పశుతామవాపుః స్వయం తస్మాత్పశుపతిర్బభూవ ।
తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ॥ 12 ॥

యో మత్స్యకూర్మాదివరాహసింహాన్విష్ణుం క్రమంతం వామనమాదివిష్ణుం ।
వివిక్లవం పీడ్యమానం సురేశం భస్మీచకార మన్మథం యమం చ ।
తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ॥ 13 ॥

ఏవం ప్రకారేణ బహుధా ప్రతుష్ట్వా
క్షమాపయామాసుర్నీలకంఠం మహేశ్వరం ।
తాపత్రయసముద్భూతజన్మమృత్యుజరాదిభిః ।
నానావిధాని దుఃఖాని జహార పరమేశ్వరః ॥ ॥ 14 ॥

ఏవం మంత్రైః ప్రార్థ్యమాన ఆత్మా వై సర్వదేహినాం ।
శంకరో భగవానాద్యో రరక్ష సకలాః ప్రజాః ॥ ॥ 15 ॥

యత్పాదాంభోరుహద్వంద్వం మృగ్యతే విష్ణునా సహ ।
స్తుత్వా స్తుత్యం మహేశానమవాఙ్మనసగోచరం ॥ ॥ 16 ॥

భక్త్యా నమ్రతనోర్విష్ణోః ప్రసాదమకరోద్విభుః ।
యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ ।
ఆనందం బ్రహ్మణో విద్వాన్న బిభేతి కదాచనేతి ॥ ॥ 17 ॥

అణోరణీయాన్మహతో మహీయా
నాత్మాస్యజంతోర్నిహితో గుహాయాం ।
తమక్రతుం పశ్యతి వీతశోకో
ధాతుఃప్రసాదాన్మహిమానమీశం ॥ ॥ 18 ॥

వసిష్ఠవైయాసకివామదేవవిరించిముఖ్యైర్హృది భావ్యమానః ।
సనత్సుజాతాదిసనాతనాద్యైరీడ్యో మహేశో భగవానాదిదేవః ॥ ॥ 19 ॥

సత్యో నిత్యః సర్వసాక్షీ మహేశో
నిత్యానందో నిర్వికల్పో నిరాఖ్యః ।
అచింత్యశక్తిర్భగవాన్గిరీశః
స్వావిద్యయా కల్పితమానభూమిః ॥ ॥ 20 ॥

అతిమోహకరీ మాయా మమ విష్ణోశ్చ సువ్రత ।
తస్య పాదాంబుజధ్యానాద్దుస్తరా సుతరా భవేత్ ॥ ॥ 21 ॥

విష్ణుర్విశ్వజగద్యోనిః స్వాంశభూతైః స్వకైః సహ ।
మమాంశసంభవో భూత్వా పాలయత్యఖిలం జగత్ ॥ ॥ 22 ॥

వినాశం కాలతో యాతి తతోఽన్యత్సకలం మృషా ।
ఓం తస్మై మహాగ్రాసాయ మహాదేవాయ శూలినే ।
మహేశ్వరాయ మృడాయ తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ॥ 23 ॥

ఏకో విష్ణుర్మహద్భూతం పృథగ్భూతాయనేకశః ।
త్రీంల్లోకాన్వ్యాప్య భూతాత్మా భుంక్తే విశ్వభుగవ్యయః ॥ ॥ 24 ॥

చతుర్భిశ్చ చతుర్భిశ్చ ద్వాభ్యాం పంచభిరేవ చ ।
హూయతే చ పునర్ద్వాభ్యాం స మే విష్ణుః ప్రసీదతు ॥ ॥ 25 ॥

బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతం ।
బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా ॥ ॥ 26 ॥

శరా జీవాస్తదంగేషు భాతి నిత్యం హరిః స్వయం ।
బ్రహ్మైవ శరభః సాక్షాన్మోక్షదోఽయం మహామునే ॥ ॥ 27 ॥

మాయావశాదేవ దేవా మోహితా మమతాదిభిః ।
తస్య మాహాత్మ్యలేశాంశం వక్తుం కేనాప్య శక్యతే ॥ ॥ 28 ॥

పరాత్పరతరం బ్రహ్మ యత్పరాత్పరతో హరిః ।
పరాత్పరతరో హీశస్తస్మాత్తుల్యోఽధికో న హి ॥ ॥ 29 ॥

ఏక ఏవ శివో నిత్యస్తతోఽన్యత్సకలం మృషా ।
తస్మాత్సర్వాన్పరిత్యజ్య ధ్యేయాన్విష్ణ్వాదికాన్సురాన్ ॥ ॥ 30 ॥

శివ ఏవ సదా ధ్యేయః సర్వసంసారమోచకః ।
తస్మై మహాగ్రాసాయ మహేశ్వరాయ నమః ॥ ॥ 31 ॥

పైప్పలాదం మహాశాస్త్రం న దేయం యస్య కస్యచిత్ ।
నాస్తికాయ కృతఘ్నాయ దుర్వృత్తాయ దురాత్మనే ॥ ॥ 32 ॥

దాంభికాయ నృశంసాయ శఠాయానృతభాషిణే ।
సువ్రతాయ సుభక్తాయ సువృత్తాయ సుశీలినే ॥ ॥ 33 ॥

గురుభక్తాయ దాంతాయ శాంతాయ ఋజుచేతసే ।
శివభక్తాయ దాతవ్యం బ్రహ్మకర్మోక్తధీమతే ॥ ॥ 34 ॥

స్వభక్తాయైవ దాతవ్యమకృతఘ్నాయ సువ్రతం ।
న దాతవ్యం సదా గోప్యం యత్నేనైవ ద్విజోత్తమ ॥ ॥ 35 ॥

ఏతత్పైప్పలాదం మహాశాస్త్రం యోఽధీతే శ్రావయేద్ద్విజః
స జన్మమరణేభ్యో ముక్తో భవతి । యో జానీతే సోఽమృతత్వం
చ గచ్ఛతి । గర్భవాసాద్విముక్తో భవతి । సురాపానాత్పూతో
భవతి । స్వర్ణస్తేయాత్పూతో భవతి । బ్రహ్మహత్యాత్పూతో
భవతి । గురుతల్పగమనాత్పూతో భవతి । స సర్వాన్వేదానధీతో
భవతి । స సర్వాందేవాంధ్యాతో భవతి । స సమస్తమహాపాతకో
పపాతకాత్పూతో భవతి । తస్మాదవిముక్తమాశ్రితో భవతి ।

స సతతం శివప్రియో భవతి । స శివసాయుజ్యమేతి । న స
పునరావర్తతే న స పునరావర్తతే । బ్రహ్మైవ భవతి । ఇత్యాహ భగవాన్బ్రహ్మేవ ॥

**॥ ఇత్యుపనిషత్ ॥**

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి శరభోపనిషత్సమాప్తః**